LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.jaminryot.com

# జమీన్‌రైతు

సంపుటి:75 సంచిక4 23.1.2004 శుక్రవారం 14పేజీలు విడిప్రతి : రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- ప్రతి రోజు 4గం॥ నుండి 8గం॥ వరకు నోరూరించే పిజాలు, బర్గర్స్, కట్లెట్లు ఇంకా రకరకాల స్నాక్స్, ఐస్‌క్రీమ్సుపై 30% స్పెషల్ డిస్కౌంట్.
- వెజిటేరియన్ మీల్స్ Rs.45/- (మధ్యాహ్నం మాత్రమే)
- శుభకార్యాలకు, కాన్ఫరెన్స్‌లకు ఆధునిక వసతులతో బేంక్వెట్ హాల్స్
- ప్రతి రోజూ స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే

మరెన్నో వసతులతో మీకు స్వాగతం పలికే మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్

D.R. UTTHAMA ★★★ HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

# ఆదాల అదురుదెబ్బకు తెలుగుదేశం గిరికీలు

అనుకున్నట్లే ఆదాల ప్రభాకర రెడ్డి తెలుగుదేశంపై తిరుగుబాటు ప్రకటించాడు; కాంగ్రెస్‌లో చేరిపోయాడు. ఒక్క వారంలో ఈ రెండు మార్పులు చక చకా జరిగిపోయాయి. నెల్లూరు జిల్లాలో మాత్రమేకాదు - మొత్తం రాష్ట్ర రాజకీయాలలోనే కీలక పరిణామం ఇది. సాధారణంగా ఇటువంటి సందర్భాలలో ఆరోపణల దుమ్ము చేటల కొద్దీ ఎత్తి తలకు పోసుకుంటారు. కానీ ప్రభాకర రెడ్డి మాత్రం హుందాగా తన ఆత్మ గౌరవానికి భంగం కలిగింది కాబట్టి ఆ పార్టీ వదిలేస్తున్నానని ఒకే ఒక మాట చెప్పి సరిపెట్టాడు. ఆ ఒక్క పలుకు చంద్రబాబు గుండెలలో ములుకు వలె గుచ్చుకుంది. ఆత్మ గౌరవం అనే నినాదంతో స్థాపితమైన పార్టీలో నేతల స్థాయిలోని వారికి గూడా ఆత్మగౌరవం లోపించడం ఏమిటి అనే ప్రశ్నకు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారాయన.

## ప్రభాకరరెడ్డి పార్టీ మార్పు ముఖ్యమంత్రిని ఇరకాటంలో పెట్టింది; జిల్లా కాంగ్రెస్‌లో మాత్రం అందరూ సాదరంగా స్వాగతిస్తున్నారు!

దానికి తగినట్లు ప్రభాకర రెడ్డితో పాటు అల్లూరు నియోజక వర్గం మొత్తం కదలి వచ్చింది. బోగోలు జడ్పీటిసీ సభ్యుడు బీద మస్తానయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఎర్రంరెడ్డి గోవర్ధనరెడ్డి, అల్లూరు మాజీ సర్పంచ్ మేడా అశోక్ కుమార్‌రెడ్డి, నెల్లూరు తెలుగు నేత వై.వి.రామిరెడ్డి, మైనారిటీ నేత ఖాజా వలి పలువురు మండలస్థాయి పార్టీ అధ్యక్షులు, గ్రామ స్థాయి నేతలు, మునిసిపల్ కౌన్సిలర్లు ఆయనకు మద్దతు పలకడమేకాక; పార్టీకి రాజీనామా చేశారు. బుచ్చిరెడ్డిపాళెం ప్రాంతంలో అయితే తెలుగుదేశం అనాథవలె మారిపోయింది. ఒక వ్యక్తి వెంట ఒక నియోజక వర్గం పార్టీ యంత్రాంగం సమస్తం నడవడం కూడా చంద్రబాబు జీర్ణించుకోలేని విషయం.

అప్పటికి ప్రభాకరరెడ్డిని అప్రతిష్ట పాలు చేయడానికి; జనం దృష్టి మళ్లించడానికి చిరు ప్రయత్నం ఒకటి చేశాడు. ఆయన తనని కాంట్రాక్ట్ పనులకు సంబంధించిన బిల్లులేవో అడిగాడని; అది చేయనందుకు అలిగి పార్టీ వదిలి పెట్టాడని ఒక దిన పత్రికలో వ్రాయించాడు. కాని ప్రభాకరరెడ్డి వెంటనే దానిని తిరస్కరించడమే కాక - తనపై ఇటువంటి అసత్యపు నిందలు వేస్తే చంద్రబాబు గురించి తనకు తెలిసిన నిజాలు చాలానే బయట పెట్టవలసి వస్తుందని

8వ పేజీలో

## చిల్లర నేతలతోనూ చంద్రబాబు ముచ్చట్లు

ఆదాల ప్రభాకర రెడ్డి నిష్క్రమణ వల్ల జిల్లాలో తెలుగు దేశం పార్టీకి జరుగుతున్న నష్టాన్ని పూరించడానికి సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారే రంగ ప్రవేశం చేశారు. ప్రభాకరరెడ్డి వెంట పార్టీ మొత్తం నడిచి వెళ్లి పోయిందన్న నిజాన్ని జీర్ణించుకోవడం చాలా కష్టంగా వుందాయనకు. తెలుగుదేశం పార్టీ నిర్వహణా తీరునే ప్రశ్నింపచేస్తున్న ఈ పరిణామాన్ని నివారించకుంటే - మొత్తం రాష్ట్రానికే అది తప్పుడు సంకేతం అవుతుందన్నది ఆయన భయం. తన తెలుగుదేశం పార్టీ సువ్యవస్థితమైనదని; కమ్యూనిస్టు, బిజెపి వలె తన పార్టీకి కూడా క్రింద స్థాయి యంత్రాంగం పటిష్టంగా వుందని; దానిని ఎవరూ కదిలించలేరని ఇంత

8వ పేజీలో

...అశ్రుతర్పణం



కీ॥శే॥ కలవకూరు వెంకమ్మ గారు

స్వర్గీయ కలవకూరు వెంకటరెడ్డి (KVR) సతీమణి

వ్యవస్థాపకులు : కెవిఆర్ బ్రదర్స్, నెల్లూరు

మరణం: 19-01-2004

మా అమ్మ
ఉగ్గు పాలతో జీవన మాధుర్యం
రంగరించి పోసిన అనురాగమయి;

కల్లా కపటం తెలియని మనసుతో
ఆప్యాయత పంచిన కల్పవల్లి;

వెన్నెలను మించిన చల్లదనపు
దీవెనలందించిన చల్లని తల్లి!

ఎన్నో జన్మల పుణ్య ఫలం
ఆ అమ్మ కడుపున జననం!

తిరిగి రాని లోకాలకు తరలి వెళ్లినా
తీపి గుర్తులు మాత్రం మా తలపుల నుంచి చెరగిపోవు!

ఆమె ఆత్మీయ స్మృతికి ఇదే మా అశ్రుతర్పణం!

కుమార్తె - అల్లుడు

శ్రీమతి వేమిరెడ్డి సౌందర్య B.Sc.,

డా॥ వేమిరెడ్డి దశరథరామిరెడ్డి, M.D.,

Danville, California, USA

మనుమరాళ్ళు : డా॥వేమిరెడ్డి మాధవి, M.D. USA

Ms. వేమిరెడ్డి మాధురి, DBA-ORACLE, USA

Ms. వేమిరెడ్డి రూప USA

## నెల్లూరు సంగతులు

# మైత్రీ సంఘాల్లో కంత్రీగాళ్లు

నెల్లూరు పట్టణంలో ఇటీవల పోలీసులకు చిక్కిన వ్యభిచారులు, జూదరుల్లో సగం మంది మైత్రీ సంఘాల సభ్యులవడంతో పోలీసులు తలలు బాదుకొంటున్నారు. మైత్రీ సంఘ సభ్యులు పోలీసులకు సహకరించాల్సింది పోయి చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొంటుండడంతో పోలీసు ఉన్నతాధికారులు ఆలోచనలో పడ్డారు. పట్టణంలోని ప్రతి

### కారకులెవరు?

పోలీస్ స్టేషన్ పరిధిలో వంద మంది వరకు మైత్రీ సంఘంలో సభ్యులుంటారు. వీరిని సభ్యులుగా ఎంపిక చేసే ముందు వారి ప్రవర్తన, గతంలో కేసుల వంటి విషయాలను, విచారించాలి. కాని ఈ సభ్యుల ఎంపిక బాధ్యతను పట్టణ ఎస్‌ఐలు ఆ ప్రాంత రాజకీయ నాయకులకు అప్పజెప్పడంతో నేరగాళ్లంతా మైత్రీ సంఘ సభ్యులై పోయారు. వారం పది రోజుల క్రిందట వన్‌టౌన్ పోలీసులు ఒక జూదగృహంపై దాడి చేయగా అక్కడ సగం మంది జేబుల్లో మైత్రీ సంఘ సభ్యుల కార్డులు దొరకడంతో ఎస్‌ఐ విక్రమ్ శ్రీనివాస్ నోటమాట రాలేదు. బాలాజీ నగర్, దర్గామిట్ట ప్రాంతాల్లో పోలీసులు ఇటీవల వ్యభిచార గృహాలపై దాడులు జరపగా వీరి వద్దా ఈ కార్డులు దొరికాయి. పట్టణంలో మైత్రీ సంఘాలు, వాటిలో సభ్యులు ఎంత గలీజుగావున్నారో ఇటీవల జరిగిన సంఘటనలు నిరూపిస్తున్నాయి. తక్షణం మైత్రీ సంఘాల ప్రక్షాళనకు ఎస్పీ పూనుకోవాల్సి వుంది.

### సమన్వయ లోపం దొంగలకు ఊతం

పోలీసు శాఖలో వివిధ స్థాయి అధికారుల మధ్య పరస్పర సహకారం, సమన్వయ లోపం దొంగలకు ఊతంగా మారింది. నెల్లూరు పట్టణంలో సివిల్

తరువాయి 13వపేజీలో



నెల్లూరులో జరిగిన నారీ దీవెన కార్యక్రమంలో నారీమణుల మధ్య మాజీ ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, కౌన్సిలర్ పులిమి శైలజ.

# కరెంట్ మీటర్ల మాయాజాలం

నాణ్యత లేని విద్యుత్ మీటర్ల కారణంగా పట్టణ ప్రజలకు బిల్లుల చెల్లింపు తలకు మించిన భారమయ్యింది. గత ఏడాదిగా విద్యుత్ మీటర్లు ఇంటి బయట వుండాలని ట్రాన్స్‌కో కొత్తవాటిని బిగింప చేసింది. సదరన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ దీనికోసం సింగిల్, త్రీఫేజ్ మీటర్లను డ్యూక్, ఆర్నిక్స్, టిటిఎల్, ఓమ్ని, యూగేట్ వంటి కంపెనీల నుంచి కొనుగోలు చేసింది. బెంగుళూరులోని ఒక రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఇవి బాగానే పని చేస్తున్నాయని గతంలో సర్టిఫికేట్ ఇచ్చినా, పనితీరులో ఇవి వైఫల్యం చెందాయి. ట్రాన్స్‌కోకు విద్యుత్ వినియోగదారుల నుంచి ఈ మీటర్లపై ఫిర్యాదులందగా, భోపాల్‌లోని సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు పరీక్షలకు పంపగా ఇవి పనికిమాలినవని ధృవీకరించింది. పాత మీటర్ల వాడకం వల్ల రెండు నెలలకు 400 రూపాయలొచ్చే విద్యుత్ బిల్లులు, కొత్తమీటర్ల బిగింపుతో 800 రూపాయలనుంచి 1100 వరకు వస్తున్నాయంటే వీటి నాణ్యత అర్థం చేసుకోవచ్చు. మీటర్ల అసలు రంగు బయట పడినా, ట్రాన్స్‌కో అధికారులు ఈ వ్యవహారం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. కొత్త మీటర్ల బిగింపుతో నెల్లూరు పట్టణంలో వేలాది మంది వినియోగదారులు బిల్లులు రెట్టింపై అల్లాడి పోతున్నారు. ప్రజలను అమాయకులను చేసి దోచుకోవడం ట్రాన్స్‌కోకు తగను గాక తగదు.

### సామాన్యుల గగ్గోలు

### సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను రోడ్డు కీడ్చారు

ఆదర్శ ఉపాధ్యాయుడు, మాజీ రాష్ట్రపతి అయినటువంటి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను, నెల్లూరులోని రెండు ప్రైవేటు స్కూళ్ల అసోసియేషన్లు విగ్రహం ఏర్పాటు పేరుతో రోడ్డు కీడ్చాయి. ఈ వ్యవహారం చిలికి చిలికి గాలి వానగా మారడంతో మునిసిపల్ కౌన్సిల్ జోక్యం చేసుకొని తమ నేతృత్వంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తామని ప్రకటించాల్సి వచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ ట్యుటోరియల్స్ అండ్ కాన్వెంట్స్ అసోసియేషన్ పట్టణంలో మూడేళ్ల క్రిందట ఏర్పడింది. ఆరు నెలల క్రిందట కొంత మంది ప్రైవేటు స్కూళ్ల యజమానులు వీరికి పోటీగా ప్రైవేట్ స్కూళ్ల అసోసియేషన్‌ను ఏర్పాటుచేశారు. రాధాకృష్ణన్ విగ్రహాన్ని పట్టణంలో ఎక్కడోచోట ఏర్పాటు చేయమని ఆంధ్రప్రదేశ్ ట్యుటోరియల్స్ అండ్ కాన్వెంట్ అసోసియేషన్ మున్సిపల్ ఛైర్మన్‌కు నాలుగు నెలల క్రితం ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ విషయం తెలుసుకొన్న ప్రైవేట్ స్కూళ్ల అసోసియేషన్ మునిసిపాలిటి అనుమతిస్తే పట్టణంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని స్వంత ఖర్చులతో ఏర్పాటు చేస్తామని మరో వినతి పత్రం సమర్పించింది. రెండు సంఘాల మధ్య విభేదాలుండడంతో విగ్రహాన్ని ప్రతిష్ఠించేదానికి రెండు సంఘాలూ పోటీపడ్డాయి. పది రోజుల క్రిందట ప్రైవేట్ స్కూళ్ల అసోసియేషన్ చిల్డ్రన్ పార్కు సమీపం

తరువాయి 13వపేజీలో

# కాలుష్యం కోరల్లో నెల్లూరు

నెల్లూరులో వాహనాల మూలంగా పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడంలో రవాణా, పర్యావరణ శాఖల అధికారులు విఫలమయ్యారు. పట్టణీకరణ, పారిశ్రామిక విస్తరణ, వాహనాల పెరుగుదల మూలంగా వాతావరణ కాలుష్యం పెరిగి పోతూంది. వాహనాల మూలంగానే పట్ట

### పట్టించుకొనే వారెవరు?

ణంలో 70శాతం కాలుష్యం ఏర్పడుతుందని పర్యావరణ శాఖ నిర్వహించిన సర్వేలోనూ బయట పడింది. పట్టణంలో వెదజల్లబడుతున్న దుమ్ము, ధూళిలో సస్పెండెడ్ పర్టిక్యులర్స్ తోపాటు, హైడ్రో కార్బన్లు, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ నైట్రోజన్ సంబంధిత వాయువులున్నాయి. పగటిపూట వీటి తీవ్రత జాస్తిగా వున్నట్లు తేలింది. ఈ వాయువులు పీల్చడం మూలంగా ఉబ్బసం, రక్తపోటు, కాన్సర్‌తోపాటు కంటి సంబంధ వ్యాధులు, నాడీ వ్యవస్థకు సంబంధించిన రుగ్మతలు తలెత్తుతాయని డాక్టర్లు చెబుతున్నారు. వీధుల్లో విషయవాయువులు వెదజల్లేదానికి పట్టణంలో తిరుగుతున్న నాలుగు వేల ఆటోలు, వంద టౌన్ బస్సులు, 50వేల మోటారు సైకిళ్లు, 1,400 కార్లు, 150 జీపులు, వెయ్యి లారీలు కారణం. ఇంధనంలో సల్ఫర్ శాతం ఎక్కువవడం, కల్తీ పెట్రోల్, డీసిల్, వాడి పారేసిన ఇంజన్ ఆయిల్‌ను తిరిగి వాడడం, నకిలీ విడిభాగాలు కాలుష్యానికి కేంద్ర బిందువులవుతున్నాయి. 1989లో ప్రవేశ పెట్టిన కేంద్ర మోటారు వాహనాల చట్టం ప్రకారం తప్పనిసరిగా ప్రతి

తరువాయి 13వపేజీలో


## శ్రద్ధాంజలి



కీ॥శే॥ పులిచర్ల లక్ష్మణరెడ్డి

నా తోడల్లుడు నేను చేసిన కాంట్రాక్ట్ పనులలో గత 30 ఏళ్లుగా
చేదోడువాదోడుగా నిలిచి, నన్ను దైవంలా చూస్తూ కుటుంబ సభ్యులందరినీ
దుఃఖ సాగరంలో ముంచి తాను ఆకస్మికంగా దైవ సన్నిధికి చేరిన నా తమ్ముడు కాని తమ్ముడు


**శ్రీ పులిచర్ల లక్ష్మణరెడ్డి**

ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని ఆ దేవదేవుని ప్రార్థిస్తూ...

**బండారు శ్రీనివాసులురెడ్డి**
రైల్వే కాంట్రాక్టర్,
డా॥ గురుస్వామిరోడ్డు, చెట్‌పట్, చెన్నై - 31.

అన్న - వదిన: బండారు శ్రీనివాసులురెడ్డి - జయమ్మ
కుమారుడు - కోడలు: బండారు విజయకుమార్‌రెడ్డి - హరిత
అల్లుడు - కుమార్తె: గుండాల శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి - శైలజ
మనవరాళ్లు: షాలిని, షామిలి, ఇందుజ, సాయిశ్రీజ

# అశ్రుతర్పణం



జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ:
తస్మా దపరిహార్యే ర్థే న త్వం శోచితుం మర్హసి॥

అమ్మ అనే పదానికి నిర్వచనంగా
అనురాగానికి ప్రతిరూపంగా
ఆత్మీయతకు వుపమానంగా
తన మనసులోని తియ్యదనాన్ని
మా అందరికీ పంచి, లాలించి, పాలించి
మా హృదయాలలో ప్రేమ పుష్పాలు పూయించిన
అమృత మూర్తి, ఆర్ద్రత స్రవంతి

## శ్రీమతి కలవకూరు వెంకమ్మ గారు

(స్వర్గీయ కలవకూరు వెంకటరెడ్డి (KVR) గారి సతీమణి)

19-1-2004తేది భగవత్ సాన్నిధ్యానికి విచ్చేశారు

ఆ చల్లటి తల్లి తలపులు మా గుండెలలో
కోవెల గంటల వలె సవ్వడి చేస్తూనే వుంటాయి.

**కుమారులు - కోడళ్లు**

కలవకూరు చంద్రశేఖర్‌రెడ్డి - నిర్మల
కలవకూరు సూరిశేఖర్‌రెడ్డి - విజయలక్ష్మి
కలవకూరు దయాకర్‌రెడ్డి - రాధారాణి

**కుమార్తెలు - అల్లుళ్లు**

కూనం మస్తానమ్మ - కె.వి. సుబ్బారెడ్డి Ex. MLA
గూడూరు రత్నమ్మ - కీ.శే. గూడూరు భాస్కరరామిరెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, నెల్లూరు
ఇస్కా ఇందిరమ్మ - ఇస్కా రాధాకృష్ణారెడ్డి, Prop: IRK Petrol Bunk, Nellore.
వేమిరెడ్డి సౌందర్య - డా॥ వేమిరెడ్డి దశరథరామిరెడ్డి, Cordiologist, USA
వేమిరెడ్డి జమున - వేమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, B.Pharm., Chennai.
కోడూరు యమున - కోడూరు ప్రభాకరరెడ్డి, C.A., USA

**మనుమలు**

కె. మహీధర్‌రెడ్డి
కె. రాజశేఖర్‌రెడ్డి
కె. సాయి శివకుమార్‌రెడ్డి
కె. శివదీప్‌రెడ్డి
జి. మాధవ్‌రెడ్డి
జి. మహేష్‌రెడ్డి
డా॥ వి. అనిల్‌కుమార్‌రెడ్డి
వి. అజయ్‌కుమార్ రెడ్డి
వి. మహీధర్ రెడ్డి
వి. శ్రీధర్‌రెడ్డి
కె. మనోజ్

**మనుమరాళ్లు**

సి. మాధవి
వై. మహిత
జి. సుచిత
కె. మౌన
ఎస్. మైథిలి
డి. అనురాధ
వి. మాధవి
వి. మాధురి
వి. రూప
వి. ఉమ
కె. ప్రశాంతి

మునిమనుమలు, మునిమనుమరాళ్ళు మరియు **కెవిఆర్ బ్రదర్స్ & సన్స్**

**ఉత్తరక్రియలు:** కలవకూరు వెంకమ్మ గారి కర్మ క్రతువులు29-1-2004తేది గురువారం, రమేష్‌రెడ్డినగర్‌లోని మా స్వగృహమున జరుగును. కావున తెలియచేయడమైనది.

## జిల్లా వార్తలు

# దొంగల్లో పోలీస్ పుత్ర రత్నం

బుచ్చిలో ఇటీవల కొత్త తరహా నేరాలు జరుగుతున్నాయి. ఎంచుకొన్న వ్యక్తుల గతి విధులన్నీ గమనించి అదును చూసి దెబ్బకొట్టే ముఠా ఒకటి తయారయ్యింది. ఈ ముఠాలో సభ్యునిగా నెల్లూరులో ట్రాఫిక్ ఎస్ఐగా పనిచేసే కృష్ణ కుమారుడుండడం విశేషం. బుచ్చి కోమటి బజారుకు చెందిన వేమగిరి ఆత్మకూరు, సంగం మండలాల్లో నూనె వ్యాపారం చేస్తాడు. ప్రతి నిత్యం రాత్రి వేళల్లో డబ్బుతో ఇంటికి తిరిగి వస్తాడు. ఈ విషయాన్ని ప్రతిరోజూ గమనించిన బుచ్చి దేవస్థానం వీధికి చెందిన ఒక వ్యక్తి, ఖాజానగర్‌కు చెందిన సర్దార్, నెల్లూరుకు చెందిన సునీల్, ధనుంజయులు వ్యాపారి వేమగిరి స్కూటర్‌ను ఆపి కళ్లలో కారం చల్లి అతని వద్ద 60వేల రూపాయలు దోచుకున్నారు. వీరిలో ధనుంజయ ట్రాఫిక్ ఎస్.ఐ. కుమారుడు. దొంగతనం జరిగిన విషయం వేమగిరి, బుచ్చి పోలీసులకు తెలిపినా పట్టించుకోలేదు. ఇటీవల సిసిఎస్ పోలీసులు ఈ ముఠాలో ఒకరిని పట్టుకోగా ఈ వ్యవహారం బయటపడింది. నీట్‌గా డ్రస్ చేసుకొని బస్టాండులు, ముఖ్య కూడళ్లలో రోజుల తరబడి తిష్టవేసి దొంగతనం చేయడం వీరి నైజం. ఈ ముఠాలో ముఖ్యుడ్ని వదిలివేయడంలో బుచ్చి పోలీసులు 40వేల రూపాయలు లాభపడ్డారంటున్నారు. ఈ వ్యవహారంలో ఎవరిని దొంగలందాం?

### బుచ్చిలో టక్కరి దొంగలు

### కోటీశ్వరులకు దేశంలో చోటు లేదు

కోటీశ్వర్లు, కాంట్రాక్టర్లకు తెలుగుదేశం పార్టీలో ఇక చోటు లేదని తనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారని, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు స్పష్టం చేశారు. 21తేది ఆత్మకూరులో జరిగిన నియోజకవర్గ స్థాయి సంఘ సమావేశంలో కార్యకర్తల నుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి బొల్లినేని కృష్ణయ్యకు ఇటీవల కొన్ని షరతులు పెట్టారు. ముందస్తు ఎన్నికల్లో నన్ను గెలిపించమన్నారు. ఆ తర్వాత మిగతా విషయాలు మాట్లాడతానన్నారు. ఆత్మకూరులో కృష్ణయ్య హయాంలో రావణ రాజ్యం కొనసాగింది. దీనికి పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులే సాక్ష్యం. కృష్ణయ్య ఒక దుష్టశక్తి. ఆత్మకూరుకు ఆవహించిన శని అన్నారు. తనతోపాటు ఉదయగిరిలో విజయరామిరెడ్డి, కోవూరులో ప్రసన్న, కావలిలో వేణుగోపాలరెడ్డి, సర్వేపల్లిలో చంద్ర

తరువ 9వపేజీలో

# జారులా? పూజారులా??

అందరికీ ఆదర్శంగా వుండాల్సిన గుడి పూజారులు గూడూరులో దారి తప్పిపోయారు. భక్తి భావంతో వచ్చే భక్తుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు ఫిర్యాదులందుతున్నాయి. ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని వినాయకుని గుడి పూజారికి ఆదాయం ఎక్కువైపోయింది. నిత్యం తాగి పూజలు చేస్తున్నాడు. గర్భగుడిలో మద్యం సేవిస్తుండిన ఈ పూజారిని ఎండోమెంట్ అధికారులు పట్టుకొన్నా, తొలి తప్పుగా వదలి వేసినట్లు తెలిసింది. ఈ సంఘటన జరిగినప్పటి నుండి భక్తులు దేవాలయంలోకి పోకుండా బయటే నిలబడి దేవుడికి నమస్కరించి వెళ్లిపోతున్నారు. వలయానందపురంలోని నారాయణమ్మ దేవస్థాన పూజారి అక్కడకు వచ్చిన మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదులు వినవస్తున్నాయి. ఏకాంత పూజల పేరిట మహిళలకు వల విసురుతున్నాడట. కోదండ రామస్వామి దేవస్థానంలో పూజారిగా చేరను ఒక బ్రోకర్ చేసిన ప్రయత్నాలను ఆలయ పాలక వర్గం అడ్డుకొంది. పూజారుల వ్యవహార శైలి వల్ల దేవాలయాలకు వెళ్లను మహిళలు దడచుకొంటున్నారు.

### గూడూరులో ఘోరం

### గిరిజనుల సొమ్ము స్వాహా

గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తాన్ని అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు కలసి స్వాహా చేశారు. జలదంకి మండలం అప్పారావు తోట గ్రామానికి చెందిన గిరిజనులు గేదెలు కొనుక్కొనేందుకు మహిళా స్వశక్తి యోజన పథకం క్రింద లక్షా 60వేల రూపాయలు మంజూరయ్యాయి. గ్రూపులో నలుగురు మహిళలుంటారు. ఒక మహిళకు 6,200 రూపాయలు అందించాలి. నాలుగు గ్రూపులకు పంచాల్సిన మొత్తంలో మం

తరువ 10వపేజీలో

# బోగస్ ఓట్ల కోసం కస్సు బుస్సు

గూడూరు ఎమ్మార్వో ఆదిశేషారెడ్డిపై జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి కారాలు, మిరియాలు నూరుతున్నాడు. దీనికి కారణం చెన్నూరులోని ఎల్లసిరి శ్రీనివాసుల రెడ్డి ఇంట్లో నమోదై వుండిన 18బోగస్ ఓట్లను తొలగించి వేయడమే. ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి ఇంట్లో ఆయన, వాళ్లావిడ మాత్రమే వుంటారు. సంతానమంతా విదేశాల్లో వున్నారు. విదేశాల్లో వున్నా వారి పేర్లతో పాటు పలు బోగస్ పేర్లతో కలిపి ఆ ఇంట్లో ఇరవై ఓట్లు నమోదయ్యాయి. ఇటీవల ఎమ్మార్వో జరిపిన పరిశీలన ఆ ఇంట్లో రెండు ఓట్లు మాత్రమే వుంచి మిగతావి తీసిపారేశారు. దీంతో కోపమొచ్చిన ఎల్లసిరి, ఎమ్మార్వోకు ఫోను చేసి అడగ్గా తాను చట్ట ప్రకారం నడుచుకొన్నానని చెప్పగా నీ అంతు చూస్తానులే అని ఆయన ఫోన్ పెట్టేసినట్లు తెలిసింది. గతంలో తన పేరు మీద వున్న పాసుబుక్కులను వేరేవాళ్ల పేరు మీద బదలీ చేయమని ఒత్తిడి తెచ్చినా ఎమ్మార్వో ఈ పని చేయనందుకు ఎల్లసిరి ఆయనపై క్రోధం పెంచుకొనివున్నారు.

### ఎమ్మార్వోపై ఎల్లసిరి చిందులు




# శ్రద్ధాంజలి

మంచి తనం మీ మార్గం
మానవత్వం మీ గమ్యం
దయాగుణం మీ ధర్మం
త్యాగగుణం మీ జీవితం

సహనశీలి, అమృతమూర్తి
నిరంతరం తన వారి యొక్క శ్రేయస్సును కాంక్షించే మా అమ్మమ్మ

**కీ॥శే॥ కలవకూరు వెంకమ్మ గారి**

మరణం మాకు తీరనిలోటు. వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

మనుమరాలు
**శ్రీమతి ఢాకా అనూరాధ - ఢాకా కోటిరెడ్డి**

మునిమనుమలు
**కార్తీక్, పార్థసాయి, పృథ్వీ**

సదాశివనగర్, బెంగుళూరు

కీ॥శే॥ కలవకూరు వెంకమ్మ గారు
స్వర్గీయ కలవకూరు వెంకటరెడ్డి (KVR) సతీమణి
వ్యవస్థాపకులు : కెవిఆర్ బ్రదర్స్, నెల్లూరు
మరణం: 19-01-2004

# నైసర్గిక వాస్తు ప్రభావం వుండవచ్చు!

## వాస్తు సందేహాలు - సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2338159
C/o జమీన్‌రైతు,
పొగతోట సెంటర్, నెల్లూరు - 1

దీపాల లక్ష్మీప్రసూన నెల్లూరు

* *వాస్తులో నైసర్గిక వాస్తు అంటుం టారు అంటే ఏమిటి? ప్రభావం ఎంత వరకూ ఉంటుంది?*

ఇంటి కాంపౌండు వాలు లోపలిది అంతర్గత వాస్తు! బయటి ప్రాంతాల ఫలాలు ఇంటిపై ప్రతిఫలించడాన్ని నైసర్గిక వాస్తు అంటారు. రోడ్ల కంటె ఇంటి ఫౌండేషన్ ఎత్తు వుండటం మంచిది. పశ్చిమ, దక్షిణాల్లో నీటి ప్రవాహాలు తూర్పు, ఉత్తరాల్లో కొండలు ఇళ్లపై ప్రభావాన్ని చూపుతాయి.

ఎ.వి.సారథి చెన్నై

* *ఇంటికి ఎదురుగా మరొక ద్వారం వుంది. ప్లాను పంపిస్తున్నాను, తగిన పరిష్కారాలు సూచించండి*

మీ ప్లాను పూర్తిగా పరిశీలిం వాను. మీ నిర్మాణంలో వాయువ్యం, ఆగ్నే యం, నైరుతి, ఈశాన్యం లోపిం చాయి. ఆ పరిస్థితి మంచిది కాదు. ఉత్తరంలో టాయ్‌లెట్, పశ్చిమ నైరుతి ద్వారం, పూర్తి ఆగ్నేయంలో లెట్రిన్ ఏర్పాటు చేయడం, వంట గదికి ఆ స్థానం దక్కక పోవడం కూడా లోపాలే.

డాక్టర్ శ్రీకాంత్‌మిశ్రా న్యూఢిల్లీ

* *అంటుడు గృహం మాది. ప్లాను పంపిస్తున్నాను. సమాధానం పంప గలరు?*

మీ సొంత యిల్లు దక్షిణం వైపు ఇంటికి ఈశాన్యం సింహద్వారం మంచిదే. అయితే పశ్చిమ యింటికి నైరుతి ద్వారం పెట్టారు అది దోషం. ఆగ్నేయంలో సెప్టిక్ ట్యాంకు స్త్రీ వ్యాధికారకం. వెంటనే తీసివేయండి.

నైనారు సత్యనారాయణ తిరుపతి

* *వాస్తు ప్రభావాల్లో వింతలేవైనా మీ పరిశోధనల్లో కనిపించాయా?*

నా 15సంవత్సరాల వాస్తు అను భవంలో సైన్సు పరమైన విషయాలనేకం గమనించాను. టూకీగా మీకు వివరి స్తాను. ఈశాన్యం విపరీతంగా పెంచిన వారు దరిద్రులయ్యారు. నైరుతి అగాధం వల్ల రోగిష్టులయ్యారు. కొందరు మరణిం చారు. ఆగ్నేయం, వాయువ్య ప్రభావాల వల్ల ఇంట్లో స్త్రీ పెత్తనాలు, కోర్టు గొడ వలు, మానసిక రోగులు కావడం కళ్లారా చూశాను.

ఆర్.సుశీలారాణి కాంజీవరం

* *జీవితానికి వాస్తు ప్రభావమేనా? మరే ప్రభావం వుండదా?*

వ్యక్తి గ్రహబలం, వాస్తు సగం, సగం తీర్పుల్ని ప్రకటిస్తాయి. అంచేత శత్రుగ్రహాలేవో చూపించుకొని నవరత్న ధారణ చేయడం. ఆ గ్రహ పూజ చేయ డం, గృహ వాస్తును సరి చేసుకోవడం చేయాలి.



వెంకటాచలంలో ఆరోగ్యమేళా సందర్భంగా మొబైల్ ఇండో అమెరికన్ క్యాన్సర్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన కేంద్ర సహాయ ఆరోగ్య మంత్రి వల్లభాయ్ కథారియా, ఫోటోలో బిజెపి జాతీయ అధ్యక్షుడు వెంకయ్య నాయుడు, కేంద్ర కార్మిక మంత్రి సాహిబ్‌సింగ్ వర్మ, రాష్ట్ర మంత్రులు కోడెల శివప్రసాద్, చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజేశ్వరమ్మ, జిల్లా కలెక్టర్ అనంతరాము, ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి వున్నారు.

## పుత్ర రత్నం


6వ పేజీ కొరవ

మోహన్‌రెడ్డిలకు తిరిగి పార్టీ టిక్కెట్లు భాయమన్నారు. ఈ సమావేశంలో నియోజక వర్గ స్థాయి సంఘ సభ్యులు 19మందిలో నలుగురు మాత్రమే హాజర య్యారు. ఈ సమావేశాన్ని కూడా లక్ష్మయ్యనాయుడు, కృష్ణయ్యను తిట్టడా నికే ఉపయోగించుకొన్నారు.

## ఈ మ్యాట్రిన్ తాటకి!

పొదలకూరు బాలికల వసతి గృహంలో మ్యాట్రిన్ తాటకిలా విద్యార్థి నులను వేధిస్తుంది. ఈమె వేధింపులు భరించలేక ఈ విద్యా సంవత్సరంలో ఆరుమంది విద్యార్థినులు చదువు మానేసి అర్ధాంతరంగా ఇళ్లకు వెళ్లిపోయారు. హాస్టల్‌లో పిల్లల చేత నీళ్లు మోయించడం వంటి పనితోపాటు తన బట్టలు కూడా ఉతికిస్తున్నది. ఈ పనులు చేయని వారికి తిండి పెట్టకుండా పస్తులుంచుతోంది. ప్రత్యేకంగా దాచుకున్న కొరడాతో విద్యా ర్థినుల వీపు విమానం మోత మోగి స్తుందట. తనిఖీ అధికారులు వచ్చినప్పుడు అంతా బాగుందని చెప్పక పోతే స్పెషల్ పాకులిస్తున్నట్లు తెలి సింది. హాస్టల్ బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు అమ్మేయడం ఈ మ్యాట్రిన్‌కు వెన్నతో పెట్టిన విద్య. 20రోజుల పాటు విద్యుత్ బిల్లు చెల్లించక పోవడంతో హాస్టల్‌కు విద్యుత్ సరఫరా నిల్చిపోయి ఆడ పిల్లలు బిక్కు బిక్కు మంటూ గడపాల్సి వచ్చింది. పొదలకూరులోనే అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వున్నా ఈ మ్యాట్రిన్ లెక్కచేయదు. ఉన్నతా ధికారులు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాల్సి వుంది.

# శ్రద్ధాంజలి....



అమ్మ మనసు కంటే తియ్యనిది
అమ్మ తలపు కంటే చల్లనిది
అమ్మ ప్రేమ కంటే గాఢమైనది
అమ్మ దీవెన కంటే మేలైనది
అమ్మ అనురాగం కంటే ఆర్ద్రమైనది
అమ్మ లాలన కంటే హాయైనది
అమ్మ ఒడి కంటే వెచ్చనిది
అమ్మ పిలుపు కంటే ప్రియమైనది



**ఈ లోకంలో**

**వేరేలేనే లేదు!**

మా అమ్మ మాకిక లేదనే భావన
ఎంతటి రోదనతోను సమసిపోని బాధ!

సజల నయనాలతో ఆమె స్మృతికి అంజలి ఘటిస్తున్నాను!

కీ॥శే॥ కలవకూరు వెంకమ్మ గారు

స్వర్గీయ కలవకూరు వెంకటరెడ్డి (KVR) సతీమణి
వ్యవస్థాపకులు : కెవిఆర్ బ్రదర్స్, నెల్లూరు
మరణం: 19-01-2004

కుమార్తె - అల్లుడు
శ్రీమతి కోడూరు యమున - కోడూరు ప్రభాకరరెడ్డి, C.A.,
Sanjose, California, USA

మనుమడు
కోడూరు మనోజ్‌రెడ్డి,
M.S., M.B.A., USA

మనుమరాలు
కోడూరు ప్రశాంతి,
USA

### జిజ్ఞాసాపథం

**(పూజ్యశ్రీ సాయిబాబాగారి శరత్‌బాబూజీ రచించిన సాయిభక్తి సాధన రహస్యం నుంచి కొన్ని భాగాలు)**

జ్ఞానేశ్వర్ మహరాజ్, నామ్‌దేవ్‌లచే స్థాపించబడి, ఏకనాథ్, తుకారాంల వంటి మహాత్ములచే ప్రవర్తిల్లజేయబడిన 'వార్కరీ' పంథాలో కనీసం సంవత్సరాని కొక్కసారైనా పండరి యాత్ర చెయ్యడం నియమం. 'వార్కరీ' అనే మరాఠీ పదానికి అర్థం 'యాత్రికుడు'అని. యాత్ర చెయ్యడం ఆ సాంప్రదాయంలో ఎంత ప్రధాన నియమమో, ఆ సాంప్రదాయానికి పెట్టబడ్డ 'వార్కరీ' అనే పేరులోనే స్పష్టమవుతుంది. ఆ మహాత్ములు విధించిన యాత్ర, అటు బాహ్యమైనది ఇటు అంతరమైనది కూడా! ఆ యాత్ర యొక్క గమ్యం పండరిలో విఠలుని దర్శించి, ఆ దర్శన ప్రభావం వల్ల సర్వత్రా సర్వజీవులలోను విఠలుని దర్శించ గలగడం.

### సాయిపథం

అయితే, మనమిక్కడ గుర్తించవలసిన అంశం మరొక్కటున్నది. ఆధ్యాత్మిక శాస్త్రాలు, మహాత్ములు పవిత్ర క్షేత్రాలను దర్శించమని ఉద్బోధించడంలోని ప్రయోజనం అవి ఆత్మ సంయమనానికి, ఆత్మసాక్షాత్కారానికి దోహదకారులనే తప్ప, చేసిన పాపాలను కడిగేసుకోవడానికో, పుణ్యాన్ని మూట కట్టుకోవడానికో కాదు. మనకు పురాణేతిహాసాలలో తీర్థాటన వర్ణిస్తూ, అవి 'పాపపరిహారార్థము పుణ్య సముపార్జనార్థమ'ని చెప్పే శ్లోకాలు, పైన చెప్పిన యోగసాధన లక్ష్యాన్ని సర్వజనా కర్ణం చెయ్యడానికి తరువాతి కాలంలో పురోహిత వర్గాలు చేర్చిన ప్రక్షిప్తాలే. అందుచేతనే పాప కార్యాలు దుర్మార్గాలు విరివిగా చేస్తూ, ఆ దోషం తీర్థాటనతో పోగొట్టుకోవచ్చనే (మూఢ) విశ్వాసాన్ని ఇంతకు ముందు పేర్కొన్న మహాత్ములందరూ నిష్కర్షగా ఖండించారు.

జాగ్రత్తగా పరిశీలిస్తే, అన్ని పవిత్రక్షేత్రాలు మూలంలో మహర్షుల మహాత్ముల తపోభూములు, వారి సమాధి స్థానాలు గానే వుండి, కాల గతిలో వాటి మూలరూపం మరుగునపడి, (పౌరాణికుల కల్పనా సామర్థ్యం వల్ల) ఆ స్థానే వివిధ క్షేత్రపురాణాలు, క్షేత్ర మహాత్మ్యాలు పుట్టుకొచ్చాయని అర్థమౌతుంది. హిమాలయాలు, గంగ మొదలైన సకల తీర్థక్షేత్రాల మహాత్మ్యానికి మూలం మహాత్ముల తపఃశక్తేనని శాస్త్రాలు ఉద్ఘోషిస్తున్నాయి. ఈ దృష్ట్యా చూస్తే, పైన పేర్కొన్న పరిపూర్ణ సద్గురు మూర్తులు ఎందుకు పవిత్ర క్షేత్రాలను దర్శించేవారో మరి కొంచెం బోధపడు తుంది.

మహాత్ములు పవిత్రక్షేత్రాలను, తీర్థాలను ఇంకా ఇంకా పవిత్రం చేయడానికి దర్శిస్తే, సాధకులు తమ సాధనలో భాగంగా మనస్సును వివిధ వికల్పాల నుండి దూరం చేసుకొని తమ గమ్యాన్ని సులభంగా త్వరితగతిన సాధించుకొనేందుకు సందర్శించాలి.

మనం నివసించే చోటనే కూర్చొని జపధ్యానాలు చేయడం కన్నా తపోక్షేత్రాలలో కూర్చుని సాధన చెయ్యడం ఎన్నోరెట్లు సులభతరం. మహాత్ముల తపోప్రభావంతో నిండనిబిడీకృతమై యున్న ఆ ప్రదేశాలలోనికి అడుగిడగానే మనస్సు అప్రయత్నంగా ధ్యానస్థ మౌతుంది.

## పూజారులా?

6వ పేజీ తరువాయి

డల అభివృద్ధి అధికారి, పశువైద్యాధికారి కలిసి 60,800రూపాయలు స్వాహా చేసేశారు. మూడు దొంగ గ్రూపులను సృష్టించి ఈ స్వాహాను కొనసాగించారు. ఈ వ్యవహారంలో ముగ్గురు తెలుగు నాయకులూ భాగం పంచుకొన్నారు. ఈ వ్యవహారమై బలదంకి పోలీస్ స్టేషన్‌లో గిరిజనులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. 20 తేది ఈ విషయమై ఐటిడిఏ అసిస్టెంట్ డైరెక్టర్ విచారణ జరిపి అవినీతి నిజమేనని ధృవీకరించారు. జిల్లా కలెక్టర్‌కు ఈ విషయమై నివేదిక సమర్పిస్తానని 'జమీన్‌రైతు'కు చెప్పారు. గిరిజనుల నోరుకొట్టిన ఇటువంటి అధికారులను కలెక్టర్‌గారు వదలకూడదు.



నెల్లూరు పోలీస్ ట్రైనింగ్ స్కూల్‌కు శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర ఆపద్ధర్మ హోం మంత్రి దేవేందర్‌గౌడ్, ప్రత్యేక సమాచార శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎస్పీరాజేంద్రనాథ్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి వున్నారు.

## చక్రం తిప్పితే వైస్ కాంగ్రెస్ హస్తగతం

మునిసిపల్ ఛైర్మన్ కోడూరు కల్పలత కాంగ్రెస్ పార్టీలో చేరడంతో 22 సంవత్సరాల తర్వాత ఛైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీకి దక్కినట్లయ్యింది. గూడూరు కాంగ్రెస్ నాయకులు వర్గ విబేధాలకు స్వస్తి చెప్పి తెలివిగా పావులు కదిపితే వైస్ ఛైర్మన్ పదవి కూడా చేజిక్కించుకోవచ్చు. మునిసిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి 13, కాంగ్రెస్ పార్టీకి 7, బిజెపికి 2, సిపిఎం ఒక స్థానంలో గెలవగా, ఐదు స్థానాల్లో ఇండిపెండెట్లు గెల్చారు. బిజెపికి చెందిన వాయుగండ్ల శ్రీనివాసులు శెట్టికి మునిసిపల్ వైస్ ఛైర్మన్‌గా ఎన్నుకొన్నారు. ప్రస్తుతం ఛైర్మన్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీ ఎనిమిది మంది మద్దతు వున్నట్లవుతుంది. ఛైర్మన్‌ను స్వతహాగా ఐదుమంది కౌన్సిలర్లు మద్దతిస్తున్నారు. మరో ఇద్దరు సభ్యుల మద్దతు కూడ గట్టగల్గితే వైస్ ఛైర్మన్ పదవి కాంగ్రెస్ వశమవుతుంది.


## కలువాయిలో నీలి చిత్రాల జోరు

పోలీసుల ఉదాసీన వైఖరి మూలంగా కలువాయి, చేజర్ల మండలాల్లో నీలిచిత్రాల జోరు జాస్తిగా వుంది. వీడియో షాపుల నిర్వాహకులు నీలి చిత్రాలను పెద్ద సంఖ్యలో షాపుల్లో వుంచుకొని మంచిరేటు వసూలుచేసి సిడి ప్లేయర్ వాటితోపాటు ఈ చిత్రాల క్యాసెట్లు ఇస్తున్నారు. ఈ చిత్రాల క్యాసెట్లపై పౌరాణిక చిత్రాల పేర్లు వ్రాసి వుంచుతున్నారు. నెల్లూరులో విడుదలైన కొత్త సినిమా క్యాసెట్లు కూడా 15 రోజుల్లో ఈ మండలాలల్లో అందుబాటులో వుంటున్నాయి. కొత్త చిత్రాలు, నీలి చిత్రాల జోరు వల్ల ఇక్కడి సినిమా హాళ్లు జనంలేక వెల వెల పోతున్నాయి.

## నిడిగుంట పాళెం హైస్కూల్ ఘనత

వెంకటాచలం మండలం నిడిగుంట పాళెం హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం నిర్వహించిన ఎయిడ్స్ క్విజ్‌లో మూడవ స్థానంలో నిల్చారు. 9తేది హైదరాబాద్‌లో జరిగిన ఈ క్విజ్ పోటీల్లో ఈ స్కూల్ విద్యార్థులు పి. పుల్లయ్య, టి. కర్ణను మంచి ప్రతిభ కనపర్చి ఆరువేల రూపాయలు బహుమతిగా గెల్చుకొన్నారు. ఇదే అంశంపై నిర్వహించిన పద్య రచన పోటీల్లో పాఠశాలలో సోషల్ టీచర్ కె.శ్రీనివాసరావు, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం పొందారు. మారుమూల గ్రామం విద్యార్థులు ఇంత ప్రతిభ చూపడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. రవీంద్రరెడ్డి కారణమనాలి.


WELCOME TO ALL THE EDUCATIONISTS & STUDENTS



Prof. C.R. Rao F.R.S., Sc.D.
U.S.A. President's National Medal of Science Laureate

V.R. COLLEGE
HONOURING



Prof. P. Murali
Vice-Chancellor, S.V. University, Tirupati.

and felicitating
Doctorate Lecturers
on 25th January'04 10-30 a.m. onwards
at V.R. College, Nellore.

Secretary, Correspondent & Staff Members
V.R. COLLEGE
Nellore.

సినిమా



'ఆనందమానందమాయె...'లో రేణుకామీనన్, ఆకాష్

# వంపులున్నా తగ్గిన వన్నె

బాలనటిగా, టివి యాంకర్‌గా రాణించిన రాశి ఆ తర్వాత సినిమా హీరోయిన్ అయ్యింది. కెరీర్ ప్రారంభంలో బరువైన పాత్రలు పోషించిన రాశికి, తెలుగులో యూత్ చిత్రాల వెల్లువ ప్రారంభం కావడం గొడ్డలి పెట్టుగా మారింది. తనకు పాతికేళ్ల లోపే వయసున్నా; తనను ఎవరూ హీరోయిన్‌గా చూడడంలేదని వాపోతున్నా రాశి గోడు వినేవారు లేరు. సముద్రం, నిజం చిత్రాల్లో వాంప్ పాత్రలు రాశి కెరీర్‌కు తెలుగులో ఫుల్‌స్టాప్ పెట్టించాయి. యూత్ హీరోయిన్ అనిపించుకొనేందుకు కడుపు మాడ్చుకుని సన్నబడినా అవకాశాలు రాలేదు. దీంతో విసిగి వేసారిన రాశి తమిళంలో తన అదృష్టాన్ని పరీక్షించుకొనేందుకు హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్లింది. దేశంలో వివిధ భాషల్లో తయారయ్యే సినిమాల్లో నటించను రోజుకో కొత్త అమ్మాయి పరిచయమవుతున్న తరుణంలో రాశికి ఇంకా అవకాశాలు వస్తాయా?

## మళ్లీ తెలుగులో టాబు

తెలుగు చిత్రం కూలీ నెం.1 ద్వారా హీరోయిన్‌గా వెండి తెరపై వెలిగిన టాబు, అడపాదడపా పదికిపైగా తెలుగు చిత్రాల్లో నటించింది. హిందీ చిత్రాల్లో నటించడం ద్వారా వరుసగా రెండేళ్లు ఉత్తమ జాతీయనటిగా అవార్డులు అందుకొంది. హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగిన టాబు నటించిన చివరి తెలుగు చిత్రం చెన్నకేశవరెడ్డి. తెలుగు హీరో నాగార్జునకు మంచి స్నేహితురాలైన టాబు, ఆయన సహకారంతో మళ్లీ తెలుగు చిత్రాల్లో నటించను సంసిద్ధత

## రాశి ఆవేదన

వ్యక్తం చేసింది. ఈ విషయమై ఈమధ్య హైదరాబాద్ వచ్చిన టాబు మాట్లాడుతూ తెలుగులో ఒక అగ్రహీరో సరసన నటించను ఒప్పుకొన్నట్లు చెప్పింది. తనకు నటిగా జన్మనిచ్చిన తెలుగు పరిశ్రమ అంటే ఎంతో ఇష్టమని, బాలీవుడ్ అవకాశాలతో ముంబైలో స్థిరపడినట్లు చెప్పుకొచ్చింది.

## రవీనా మెట్ట వేదాంతం

తెలుగులో బంగారు బుల్లోడు, ఆకాశవీధిలో వంటి చిత్రాల్లో నటించిన హీరోయిన్ రవీనాటాండన్ మెట్ట వేదాంతం చెప్పడంలో మహా ఘటికురాలిగా పేరు గాంచింది. ఏదో ఒక ఎదురుదెబ్బ తగిలినప్పుడు ఆమెలో ఈ వేదాంతం తన్నుకొస్తుంది. ఈ మధ్య ఆమె తీసిన సినిమా ఫ్లాప్ అయిన నేపథ్యంలో మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలోనూ ఒడిదుడుకులు వుంటాయి. జీవితంలో రిస్క్ చేయకపోతే రాణించడం కష్టం. నిర్మాతగా సినిమాలను నిర్మించడం రిస్కే అయినా మంచి చిత్రాలను ప్రేక్షకులకు అందించాలన్న సదుద్దేశమే, నన్ను చిత్ర నిర్మాణం వైపు వెళ్లేలా చేసింది. సినిమాల్లో వేషాలు కూడా తగ్గినట్లుంటే అంటే మనిషి జీవితమన్నాక ఒడిదుడుకులుండవా అని మళ్లీ వేదాంతం మొదలు పెట్టింది రవీనా.

## తెలుగులో విక్రమ్

తమిళ హీరోలలో ట్రెండ్ సెట్టర్ విక్రమ్ తెలుగులో నటిస్తున్నారు. విక్రమ్ నటించే ఈ చిత్రానికి సంచలన దర్శకుడు తేజ దర్శకత్వం వహిస్తారు. ఈ సినిమాను ద్విభాషా చిత్రంగా తీస్తారా లేదా అన్నది ఇప్పుడే తెలియదు. తేజ ప్రస్తుతం 'జై' సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు.

# ఆర్యన్‌కు మ"నీషా"

భారతీయుడు, ఒకే ఒక్కడు చిత్రాల్లో నటించిన హీరోయిన్ మనీషా కొయిరాల విదేశీయుడైన సిసిల్ ఆంథోనిని ప్రేమించింది. కాని ఈ ప్రేమ పక్షుల మధ్య బంధనాలు తెగిపోతున్నాయి. దీనికి

## సిసిల్ ఆంథోని లబోదిబో

కారణం బాలీవుడ్‌లో మరో హీరో ఆర్యన్ వైద్. మనీషా, ఆర్యన్‌పై పుకార్లు షికారు చేయడం ఇండియాలోనే వుండ...... ఒక కన్నేసి వుంచాలని సిసిల్ నిర్ణయించుకొన్నాడు. దీంతో హుటా హుటిన ఇండియా వచ్చేశాడు. ఇప్పుడతను మనీషావెన్నంటే వుంటున్నాడు. ఒక దశలో అవిశ్రాంతంగా మోగుతున్న ఆమె మొబైల్ సైతం విసిరి... పక్కనున్న చెత్త కుండీలో వేశాడట. మరోవైపు ఆర్యన్, మనీషా పిలుపుకోసం ఎండమావిలో దాహార్తిలా ఎదురు చూస్తున్నాడు. ఆమెకో మంచి సెల్‌ఫోన్ కొనివ్వాలని ముంబాయిలోని ఎలక్ట్రానిక్ షాపులన్నీ తిరుగుతున్నాడు. సిసిల్ మాత్రం ఏం చేయాలో తెలియక తికమక పడుతున్నాడు.

# 'మిస్సమ్మ' భలే కిక్కు

గత ఏడాది తనకు మంచి తెలుగు చిత్రాల్లో నటించే అవకాశ మొచ్చిందని హీరోయిన్ భూమిక మురిసిపోతూంది. ఈ విషయమై మాట్లాడుతూ నేను నటించిన ఒక్కడు, సింహాద్రి చిత్రాలు ఘన విజయం సాధించాయి. ఊహించకుం

## భూమిక

డానే అదృష్టం తలుపు తడితే ఎవరు మాత్రం కాదంటారు? సరిగ్గా తన విషయంలో కూడా అదృష్టం 'మిస్సమ్మ' చిత్ర రూపంలో వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేసింది. మిస్సమ్మ చిత్రంలో నటించకుంటే తన జీవితంలో చాలా మిసయ్యివుండేదాన్నని, నటించినందుకు సంతోషంగా వుందన్నది. దర్శకుడు నీలకంఠ కథ చెప్పినప్పుడు చాలా థ్రిల్‌గా ఫీలయ్యాను. ఇతర సినిమాల్లో నటిస్తూ అప్పటికే చాలా బిజీగా వున్నా, ఖచ్చితంగా ఈ చిత్రంలో నటించాలని నిర్ణయించుకున్నాను. మిస్సమ్మ సినిమాలో తన నటనకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభించాయంటున్నది భూమిక.

## విప్లవ పంథా వీడుతున్నాను

దర్శకుడు ధవళసత్యం పేరు

తొరువ 13వపేజీలో

# థమ్స్అప్‌కు సుస్మితా షాక్

థమ్స్అప్ కూల్‌డ్రింక్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా సుస్మితా సేన్‌ను ఎంచుకొన్న కంపెనీ ఏడాది తర్వాత హఠాత్తుగా ఆమె కాంట్రాక్ట్‌ను రద్దు చేసింది. దీనికి కారణం ఆ కంపెనీకి చెందిన నాదకర్ణి

## రూ. కోటి పరిహారం వసూలు

ఆమెను లైంగిక వేధింపులకు గురిచేయడమే. ఈ వ్యవహారంలో నిజానిజాలేమిటో తేలే లోపే సుస్మిత అందరి నోళ్లలో పడింది. ఇద్దరి మధ్యా కోడిని కొట్టినందుకే ఆమె కాంట్రాక్ట్ అర్ధాంతరంగా రద్దయ్యిందని అంతా చెవులు కొరుక్కున్నారు. అయితే సమయం కోసం వేచి చూడాలనుకొన్న సుస్మిత..... తనపై వస్తున్న విమర్శల్ని పట్టించుకోకుండా ఆ కంపెనీపై దావా వేసింది. చివరికి కోర్టు బయట మధ్యవర్తుల ద్వారా సయోధ్య జరిపి కోటిన్నర రూపాయలు నష్ట పరిహారంగా పొందడంతో ఈ వివాదం సమసిపోయింది. ఈ సొమ్మంతా సుస్మిత ఒక ఛారిటబుల్ ట్రస్ట్‌కు ఇచ్చేసింది. కాని స్త్రీ వాదులంతా సుస్మిత నష్టపరిహారం తీసుకోకుండా కోర్టు బోనులో నిలిపి నలుగురి ముందు నాదకర్ణి చెంపలు వాయించి వుంటే బావుండేదంటున్నారు.

శ్రద్ధాంజలి



కీ॥శే॥ కలవకూరు వెంకమ్మ గారు
W/o. Late కలవకూరు వెంకటరెడ్డి, (KVR)
నెల్లూరు

మమతాను రాగాలకు ప్రతీక, మాతృమూర్తి
కీ॥ శే॥ కలవకూరు వెంకమ్మ గారి
మరణం మాకు తీరనిలోటు.
ఆమె పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కుమార్తె - అల్లుడు
శ్రీమతి మస్తానమ్మ - కె.వి. సుబ్బారెడ్డి
(మాజీ ఎమ్మెల్యే, నెల్లూరు)

## మైత్రీ సంఘాలు

4వ పేజీ తరువాయి

పోలీసులు, క్రైం పోలీసుల మధ్య అఘాథం ఏర్పడింది. సాధారణంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సివిల్ పోలీసులు పగలు, రాత్రి బీట్ డ్యూటీలు చేయాలి. ఈ గస్తీ సక్రమంగా నిర్వహిస్తే తమకు కేటాయించిన ప్రాంతాల్లో అనుమానాస్పదంగా తిరుగాడే కొత్త ముఖాలు, అక్కడి శాంతి భద్రతల పరిస్థితుల్లో వచ్చే మార్పులను ముందుగానే గమనించి జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చు. కాని పట్టణంలో ఏ స్టేషన్ పరిధిలో కూడా బీట్ డ్యూటీలు సక్రమంగా నిర్వహించడం లేదనాలి. దోపిడీ, హత్యలు జరిగిన సమయాల్లోనూ తగిన చర్యలు చేపట్టడంలో పోలీసులు విఫలమవుతున్నారు. పరస్పర సహకారం లోపించడానికి పోలీసు అధికారుల మధ్య 'ఇగో'నే కారణమనవచ్చు. సివిల్ పోలీసులు అసలు విధుల కంటే, అధికారుల సొంత పనులు చేయడానికే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. ఉన్నతాధికారుల చల్లని చూపు వుంటే బదలీలు దూరమవుతాయన్న భావన వీరిలో నాటుకొనిపోయివుంది. పట్టణంలో పగలు, రాత్రి దొంగతనాలు ఈ మధ్య పెరిగిపోయాయి. నేరస్తుల ఆచూకీ కోసం గాలిస్తున్న సిసిఎస్ పార్టీ పోలీసులకు, రెగ్యులర్ స్టేషన్ సిబ్బంది సహకరించడం లేదు. నిందితుల్ని తాము పట్టించినా, పేరు సిసిఎస్ పోలీసులకు వస్తుంది కాబట్టి సహాయ నిరాకరణ చేస్తున్నారు. గత నెలవరకు పట్టణంలో నేరం జరిగినా లా అండ్ ఆర్డర్ ఎస్‌ఐలు పట్టిపట్టనట్లు వ్యవహరించేవారు. కాని ఎస్పీ రాజేంద్ర నాథ్ రెడ్డి క్రైం బాధ్యతలను లా అండ్ ఆర్డర్ ఎస్‌ఐలకూ పంచారు. క్రింది స్థాయి వరకు ఈ బాధ్యతలను పంచితే తప్ప పట్టణంలో దొంగతనాలు తగ్గవు.

## కాలుష్యం

4వ పేజీ తరువాయి

వాహనం పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ కలిగి వుండాలి. ఈ చట్టాన్ని అమలు పరిచేవారు లేరు. పట్టణంలో ప్రతి దినం వాహనాల మూలంగా వెయ్యి టన్నుల విషవాయువులు వెలువడుతున్నాయని తెలుసుకొని గుండెలు బాదుకోవడం మినహా ఏమి చేయలేని పరిస్థితులు దాపురించి వున్నాయి.

## మాయాజాలం

4వ పేజీ తరువాయి

లోని కాల్వ ప్రక్కన రాత్రికి రాత్రే ఒక ఆర్చి నిర్మించి అక్కడ రాధాకృష్ణన్ ఫోటో పెట్టారు. దీనికి ప్రతిగా ఆంధ్రప్రదేశ్ ట్యుటోరియల్స్ అండ్ కాన్వెంట్స్ అసోసియేషన్ మరుసటి రోజే సున్నంతో చేసిన విగ్రహాన్ని ఈ ప్రాంతంలోనే ప్రతిష్ఠించారు. విగ్రహ ఏర్పాట్లపై ఇరువర్గాలు ఒకరిపై మరొకరు మునిసిపాలిటీకి ఫిర్యాదు చేసుకొన్నారు. ఈ వ్యవహారంలో కొంత మంది కౌన్సిలర్లు కూడా జోక్యం చేసుకొన్నారు. రభసగా మారిన ఈ విగ్రహ ఏర్పాటు బాధ్యతలు తాను తీసుకొంటానని మునిసిపల్ ఛైర్మన్ ప్రకటించారు. తాను నిత్యం కొల్చే దేవునిగా చెప్పుకొనే ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించే దానికి ఛైర్మన్‌కు ఎనిమిదేళ్లు పట్టింది. ఇక రాధాకృష్ణన్ విగ్రహ ఏర్పాటుకు ఎన్నిరోజులు పడుతుందో వేచి చూడాల్సిందే.

## ఖైదీల తరలింపులో పోలీసుల నిర్లక్ష్యం

అండర్ ట్రయిల్స్ ఖైదీలను కోర్టు తోపాటు జైలుకు తరలించే సమయంలో ఎస్కార్ట్ పోలీసులు నిబంధనలు గాలి కొదిలేస్తున్నారు. ఈ నిర్లక్ష్యం మూలంగా ఇప్పటి వరకు ఐదుగురు ఖైదీలు పారిపోయినా పోలీసుల ధోరణిలో మార్పు రావడంలేదు. నెల్లూరు కేంద్ర కారాగారం నుంచి నిత్యం ఖైదీలను కోర్టులకు నడిపించుక వెళ్తుంటారు. పోలీసుల చేతుల్లో డబ్బులు పెట్టిన ఖైదీల అవసరాలన్నీ తీర్చుకొనే అవకాశం కల్పిస్తున్నారు. బేడీలు తీసేసి దారి మధ్యలో ని బిర్యానీ హోటళ్లలో ఖైదీలతో కలిసి పోలీసులు తింటున్నారు. ఇటువంటి చనువు వల్లే గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఇద్దరు, ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఇద్దరు ఖైదీలు, వహాబ్ పేట వద్ద ఒకరు పోలీసులకు మస్కా కొటి గతంలో పరారయ్యారు. జైలు మ్యానువల్ ప్రకారం ఖైదీలను కోర్టుకు గాని, జైలుకు గాని తరలించే సమయంలో తగిన బందోబస్తున్న ఎస్కార్ట్ వాహనాల్లోనే పంపించాలి. వాహనాలు అందుబాటులో లేవన్న కుంటిసాకు ఖైదీలు పారిపోయేందుకు మార్గాలు సుగమమయ్యేలా చేస్తున్నారు పోలీసులు, జైలు సిబ్బంది.



నెల్లూరులో జరిగిన 'కవికోకిల' దువ్వూరి రామిరెడ్డి 108వ జయంతి సభలో వక్త డాక్టర్ డి.ఎల్.సుహాసినిని సన్మానిస్తున్న ఆగస్టరెడ్డి వెంకురెడ్డి, పి.వి.రమణారెడ్డి, పొన్నాల రామసుబ్బారెడ్డి, డా॥ డి.వి. శ్రీహరికుమార్.

## మిస్సమ్మ

11వ పేజీ తరువాయి

వినగానే గతంలో ఆయన తీసిన యువతరం కదిలింది, ఎర్రమల్లెలు వంటి చిత్రాలు గుర్తుకొస్తాయి. దరిదాపులు ఆయన తీసిన చిత్రాలన్నీ విప్లవ చిత్రాలే. చాలా రోజుల గ్యాప్ తర్వాత మాదాల రంగారావు తనయుడు మాదాల రవి హీరోగా నటిస్తున్న 'నేనుసైతం' చిత్రానికి ఆయన దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ గ్యాప్‌లో ఆయనను ఈ చిత్రం కూడా విప్లవ చిత్రమా అంటే; నా చిత్రాలన్నిటిలోకి ఇది భిన్నంగా వుంటుంది. ఇందులో ఎర్రజెండాలు, విప్లవాలు వుండవు. సమాజంలో అను నిత్యం అందరూ చూసే అంశాలుంటాయి. ఓ కుర్రాడి జీవితంలో జరిగిన ఎన్నో సంఘటనలపై అతని స్పందన ఎలా వుంటుందన్నదే ఈ సినిమా. అందరికీ నచ్చాలనే తపనతో దీన్ని రూపొందిస్తున్నాను. ఈ సినిమా చూసే ప్రేక్షకుల కళ్లముందు వాస్తవ సంఘటనలు మెదలాలన్నది తన ఉద్దేశ్యమన్నారు.




## ॥ శ్రద్ధాంజలి

మంచితనం, మానవత్వం, దయాగుణం, త్యాగగుణం మూర్తీభవించిన అమృతమూర్తి

మా అత్తమ్మ కీ॥శే॥ **కలవకూరు వెంకమ్మ** గారి

(స్వర్గీయ కలవకూరు వెంకటరెడ్డి (KVR) సతీమణి, నెల్లూరు)

మరణం మాకు తీరని లోటు. వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

**డా॥ వేమిరెడ్డి సురేష్‌రెడ్డి,**
M.B.B.S., D.Diab (Croatia)
షుగర్‌వ్యాధి నిపుణులు
మాడరన్ డయాబిటీస్ సెంటర్,
గాంధీనగర్, నెల్లూరు - 1.




## అమృతమూర్తికి అశ్రునివాళి

సహనశీలి, నిరంతరం తన వారి యొక్క శ్రేయస్సును కాంక్షించే

మా అమ్మ కీ॥శే॥ **కలవకూరు వెంకమ్మ** గారి

మరణం మాకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతిని కలుగజేయాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తూ...

అశ్రునయనాలతో...

కుమార్తె - అల్లుడు


**శ్రీమతి వేమిరెడ్డి జమునమ్మ - వేమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

మనుమలు - మనుమరాలు

**వేమిరెడ్డి మహేంద్ర, వేమిరెడ్డి శ్రీధర్, Ms. వేమిరెడ్డి ఉమ**

# ప్రథమ వర్ధంతి

స్వయం కృషితో అభివృద్ధిలోకి వచ్చి ఎల్ల వేళలా మా అభివృద్ధిని కాంక్షించి
మమ్ము తన గుండెలలో దాచుకున్న ప్రేమ మయుడు, మా ఇంటి ఇలవేల్పు



జననం
2-12-1931

మరణం
5-2-2003

## శ్రీ గూడూరు భాస్కరరామిరెడ్డి గారు

(మాజీ మున్సిపల్ కౌన్సిలర్, నెల్లూరు)

**ప్రథమ వర్ధంతి: 26.1.2004 తేది సోమవారం**

మీరు మా మధ్యలేరన్న నిజాన్ని నమ్మలేకున్నాం.
మీరు భువిలో వున్నా దివిలో వున్నా మీ ఆశీస్సులే మాకు శ్రీరామరక్ష

భార్య : గూడూరు రత్నమ్మ

కుమారులు - కోడళ్లు : గూడూరు మాధవరెడ్డి - అనిత
గూడూరు మహేష్‌రెడ్డి M.Tech., M.S., (U.S.A) - శ్రీదేవి B.Tech., (U.S.A)

కుమార్తె : ఎస్.మైథిలి

మనుమలు - మనుమరాండ్రు : శివరూపేష్, లక్ష్మీలాస్య, సాయిమనితేజ, అక్షిత్ (U.S.A), బావిక్ (U.S.A)

Edited, Printed and Published by N. Dolendra Prasad Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore